భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad-500 001.

31-08-2018

## డా॥ కె.లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, విడుదల చేసిన పత్రికా ప్రకటన

తెలంగాణలో కొత్త జోనల్ వ్యవస్థకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడాన్ని బిజెపి తెలంగాణ హృదయపూర్వకంగా స్వాగతిస్తోంది.

సాధారణంగా సంవత్సరాలు పట్టే జోనల్ వ్యవస్థ ఆమోదం ప్రక్రియను సత్వరమే పూర్తి చేయడం కొత్త రాష్ట్రమైన తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నియామకాలను వేగవంతం చేసేందుకు వీలు కలిగింది. ఫలితంగా ఉద్యోగాల కోసం ఆశగా ఎదురుచూస్తోన్న నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.

పర్యావరణ అనుమతులు కానీ.. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు కానీ.. సంక్షేమ నిధుల విడుదల కానీ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షాలకు మరోసారి తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో తెలంగాణలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి.

-కార్యాలయ కార్యదర్శి